- తలపాగా ధరించాడని దళిత యువకుడిపై దాడి
- నీటిలో తగ్గిపోతున్న ఆక్సిజన్: పరిశోధకులు
- డైనోసార్ అస్థిపంజరం రూ.373 కోట్లు!
- యూపీఎస్సీ చైర్మన్ సోనీ రాజీనామా!
- కర్ణాటకలో టెకీల పని గంటలు పెంపు!

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 21.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 46 ‖ వెల (Price) రూ.8.00

గురు పౌర్ణమి

ఆదివారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం తిథి: పౌర్ణమి పగలు 3-47 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 12-14 వరకు. వర్జ్యం: ఉదయం 9-18 నుంచి ఉదయం 10-47 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-14 నుంచి సాయంత్రం 6-51 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-08 నుంచి సాయంత్రం 5-59 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-15 నుంచి రాత్రి 7-45 వరకు. గురు పూజోత్సవం, సికింద్రాబాద్ మహంకాళీ బోనాలు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పార్టీ ఫిరాయింపులు, ప్రొటోకాల్ ఉల్లంఘనలు, నిరుద్యోగుల సమస్య తదితర అంశాలపై ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

# రాష్ట్రంలో రాజ్యాంగ హననం

- ఫిరాయింపులను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం..రాష్ట్రపతికీ ఫిర్యాదు చేస్తాం
- నిరుద్యోగులకిచ్చిన హామీల అమలు లేదు.. ప్రొటోకాల్ పాటింపు లేదు
- రాష్ట్రంలో భయానక పరిస్థితులు.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గవర్నర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రతినిధి బృందం

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రాజ్యాంగ హననం జరుగుతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, ప్రతిపక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించకపోవడం తదితర అంశాలపై కేటీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రతినిధి బృందం గవర్నర్ రాధాకృష్ణన్‌కు శనివారం రాజ్‌భవన్‌లో కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం కేటీఆర్ › 2వ పేజీలో



## యాదాద్రి అద్భుతం

ఆగమశాస్త్రం ప్రకారం అద్భుతంగా కట్టారు › 2

కేసీఆర్ ఆరోగ్యం ఎలా ఉన్నది? అడిగానని చెప్పండి

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

# 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ కట్?

- మాఫీలో కాంగ్రెస్ సర్కారు మాయాజాలం
- రైతుల సంఖ్య, నిధులపై ప్రభుత్వ దాపరికం
- చెప్తున్నది 70 లక్షలు.. ఇస్తున్నది 32 లక్షల మందికే
- రైతుల లెక్కలపై సీఎం, తుమ్మల విరుద్ధ ప్రకటనలు
- మూడు కాదు నాలుగు వాయిదాల్లో రుణమాఫీ
- 4 విడతలకు కలిపి రూ.27వేల కోట్లే కేటాయింపు!

"రుణమాఫీకి పట్టాదారు పాస్‌పుస్తకమే ప్రామాణికం. రైతుకు భూమి ఉండి, భూమికి పాస్‌పుస్తకం ఉండి, ఆ పుస్తకంపై రుణం తీసుకుంటే చాలు ఆ రైతుకు రుణమాఫీ అవుతుంది. రాష్ట్రంలో 90 లక్షల రేషన్‌కార్డులున్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతు ఖాతాల సంఖ్య 70 లక్షలు మాత్రమే. వీళ్లందరికీ రుణమాఫీ వర్తిస్తుంది.

- ఈ నెల 16న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలివి.

రాష్ట్రంలో 39 లక్షల రైతు కుటుంబాలు ఉండగా రుణ ఖాతాల సంఖ్య 60 లక్షలు ఉన్నాయి. వీళ్లందరికీ రుణమాఫీ వర్తిస్తుంది.

- 16న మీడియాతో మంత్రి తుమ్మల

రాష్ట్రంలో 25 లక్షల రైతు కుటుంబాలు ఉంటే 44 లక్షల రుణ ఖాతాలు (రుణం తీసుకున్న రైతులు) ఉన్నాయి. వీళ్లందరికీ రుణమాఫీ చేస్తాం.

– శనివారం మీడియాతో తుమ్మల మరో లెక్క.

అటు సీఎం రేవంత్‌రెడ్డి, ఇటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పిన లెక్కల ప్రకారం కాస్త అటు ఇటుగా రాష్ట్రంలో సగటున 65 లక్షల మందికి రుణమాఫీ కావాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉన్నది.రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్య, అవసరమయ్యే నిధుల లెక్కను ప్రభుత్వం దాస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాటికి బలం చేకూర్చుతూ సర్కారు సిద్ధంచేసిన లెక్క బట్టబయలైంది. రుణమాఫీపై సర్కారు పైకి చెప్తున్న లెక్కలు వేరేలా ఉండగా, అసలు లెక్కలు మరోలా ఉన్నాయి. › 6

## బ్యాంకుల్లో పొరపాట్లు.. ఆధార్‌లో తప్పులు



- 3 లక్షల ఖాతాలకు రుణమాఫీ అసాధ్యం
- తప్పులు సరి చేశాక అర్హులకు రుణమాఫీ
- ఆగస్టులో రుణమాఫీ చేయకపోతే ఉరేయండి
- విధి విధానాలు ఖరారు అయ్యాకే రైతుభరోసా
- సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల

› 6

## 7 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత

నలుగురు నిందితులు అరెస్టు

రాజస్థాన్ కేంద్రంగా హైదరాబాద్‌కు సరఫరా › 10

## హైస్కూల్ పనివేళ్లలో మార్పు › 10

- ఇకపై 9 నుంచి 4.15 గంటల వరకే
- జంటనగరాల్లో 8.45 - 4 వరకు
- పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల జారీ

## అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్



- ప్రతి మార్చిలోగా ఉన్న ఖాళీల వివరాలు తెప్పించుకుంటాం
- జూన్ 2లోగా నోటిఫికేషన్..
- డిసెంబర్ 9లోగా నియామకాలు
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం
- ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

› 3

## జూకంటి జగన్నాథంకు దాశరథి అవార్డు



హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ఏటా ప్రకటించే ప్రతిష్ఠాత్మక 'శ్రీ దాశరథి కృష్ణమాచార్య అవార్డు'ను 2024 సంవత్సరానికి జూకంటి జగన్నాథంకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయం మేరకు శనివారం ఉత్తర్వులు › 2వ పేజీలో






మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మత్తడి పోస్తున్న పెద్దచెరువు

## 15 జిల్లాలకు హై అలర్ట్

మరో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- ముంచెత్తుతున్న ముసురు వాన.. రాష్ట్రంలో పొంగుతున్న వాగులు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి.. అప్రమత్తమైన యంత్రాంగం
- లోతట్టు ప్రాంతాలు అప్రమత్తం.. పెద్దవాగు పరిస్థితిపై సీఎం ఆరా
- జలపాతాలు, చెరువుల వద్దకు వెళ్లొద్దు: పోలీసులు
- కలెక్టర్లను అప్రమత్తం చేసిన మంత్రి సీతక్క

› 5

